ఆంధ్రభూమి వివిధ వ్యాసావళి

ఆదివారం 14-2-1971

బ్రహ్మవిద్యా వేది బెల్లంకొండ రామారాయకవి

అవతరించిన ఇరువురు తపోధనులలో ఒకరు కావ్యన కంఠ గణపతిమని; మరొకరు బెల్లంకొండ రామారాయ కవి తండ్రులు.

దురదృష్ట మేమోకాని వీరిని గురించి తెలిసినవారు చాల కొద్దిమంది. బెల్లంకొండవారి పుణ్య జీవితము స్మరించుటకు యత్నింతును.

నర్సరావుపేట తాలూకాలోని పమిడిపాడు అను గ్రామమున బెల్లంకొండ మోహనరావు, హనుమాంబ పుణ్యదంపతులకు రామారావు 1887 సం డిసెంబరు 27 తేదీన జన్మించిరి. వీరిది సంపన్న కుటుంబం నిరతాన్నదానము చేసెడి వారు.

పిన్న వయసుననే తండ్రి గతించినందున ప్రాథమిక విద్య ఉపనయనాదులు పినతండ్రి జరిపించిరి. గుంటూరులో తద్భవ సంకల్పించిన ఆంగ్ల విద్య అనారోగ్య కారణముల వలన సాగలేదు.- వద్నాలుగు సంవత్సరముల వయస్సులోనే పినతండ్రి కుమారులు చదువుచున్న సంస్కృత పాఠములను ఒక్కసారి విని వింటనే గ్రహింపసాగెను. తమ పూర్వుల సంప్రదాయ మనుసరించి భక్తితో హయగ్రీవారాధన చేయుచున్నవీరికి స్వప్నమున నొక బ్రాహ్మణుడు కన్పించి దమ్మాల పాటిలో హయగ్రీవ మంత్రసాధనకు వలసిన పొమ్మగి రత్నమాలాధార్యుని ఇంటి వద్ద గ్రహింపుమని చెప్పి యంతర్ధిన మయ్యెను మరునాడు రామారావు గారాధ్యుల వారింటికి వెళ్ళగా రత్నమాలాధార్యుని మనుమడు తమ తాతగారిదని మంత్రశాస్త్ర గ్రంథము నొకదాని నందజేసెను.

ఈ సమయముననే రమావల్లభ రాజశతకము సంస్కృతమున చందోబద్ధముగా రచించెను. వీరికి రమ లాదికావ్యములు తృప్తికరముగ చెప్పతాలని ఆచార్యులు అభిమతను న్యయముగా వాటిని అన్వయించుకొనసాగిరి. 16వ యేట దుక్కిజీ రమ వరిణయములన చంపువుగా సంస్కృతమున రచించిరి.

నెల్లూరివాసి శ్రీ సింగరాజు వేంకటరమణయ్యగారి పుత్రిక ఆదిలక్ష్మి వీరి అర్ధాంగి అయ్యెను. ఈ పెండ్లికి నూరు రెండెకెత్త బండ్లతో వెళ్లారికి తరలి వెళ్ళారట.

రామారావుగారికి కొమాది మున్నగు వ్యాకరణ గ్రంథములు బోధించినవారు పురిపండ్ల రామశాస్త్రి సోదరులు వీరికి మాదుమహనమల అధ్యయనము నిమ్మట గురువులు స్వస్థానమైన నిడదవోలు సమీప గ్రామమునకు వెళ్ళిరి

గురువులు స్వగ్రామమునకు వెళ్ళిన తరువులలో శ్రీరామారావు "శరద్రాత్రి" యనెడి శృంగార మిగుల వరళముగా వ్రాసిరి కాని వి పరిశీలనకు అచార్యులు శ్రీవారితో మేము మీకు నిమిత్తమాత్ర గురువులము. మీకు గురువులని చెప్పుకొను భాగ్యము మానుకొమని కొనియాడినారట

ఈగురువులే గద్వాల పండితసభలో చదువు భాగవత వ్యాఖ్యానము చదివి విని వించిరి ఇది ప్రాచీన కవికృతమని చెప్పగా ఆనందించిన పండితులు తమ శిష్యులు శ్రీ బెల్లంకొండ రామారావు

రావినూతల శ్రీరాములు

ప్రోత్సాహమున దీని ని రచించిరని చెప్పగా అజూయ చెంది మేము మొదట నరిగా వినలేదని సాకుచెప్పుతూ అసంతృప్తిని ప్రకటించిరి.

శ్రీ భాష్య శంకర భాష్యముల నవిమర్శగా పరిశీలించి శంకర భాష్యపంక్తి ప్రమాణమైనదని నిర్ధారించిరి

శ్రీరామారావు పూర్వీకులు విశిష్టాద్వైతమత సంప్రదాయమువారు తిరుపతి నుండి పరివాద భయంకరాచార్యుల వారనెడి గురువు పూజలందుకొను తలంపుతో పమిడిపాడునకి తెంచిరి రామారావు వారితోన కాంకి తమ్ములగుట ధర్మవిరుద్ధమని వాదించి చక్రాంకితములు పొందుటకు నిరాకరించిరి. మంత్రోపదేశమునకు మాత్రమే అంగీకరించిరి. చక్రాంకితములు పొందనివారికి మంత్రోపదేశము కర్తత లేదని గురువులు తెలిపిరి. తమతో సహపంక్తి భోజనమునకు సమ్మతింతురాయని గురువులవారిని రామారావు ప్రశ్నించిరి. అది ఆదారి విరుద్ధమని బదులు చెప్పిన గురువులతో అటేని మీ మతమును నాకు సమ్మతముకాదని నాటినుండి శంఖధారియై శంకరమతావలంబి యయ్యెను.

చక్రాంకితములు ధర్మ విరుద్ధములని ఖండన గ్రంథమొకటి వ్రాసిరి.

రాళ్ళభండి నరసింహశాస్త్రి ప్రార్థనపై తవవర్గీతా వ్యాఖ్యానము రచించి గుణదోషముల నిర్ణయించుటకు రాజమహేంద్రవరమునగల ఆదికర్ల రామమూర్తి సన్నిధికేగి వినిపించిరి. శ్రీ రామమూర్తి శాస్త్రులవారు రామారావుతో వివిధ విషయములు చర్చించి సంతృప్తులై వారి బ్రహ్మ తేజస్సునకు అఖండ పాండితికి ఆశ్చర్యపడి ఆది శంకర లోకాన్తలోయని కీర్తించిరి.

శ్రీరామారావు శ్రీపాతూరి అనంత కొట్ల సన్నిధిని యోగసూత్రముల నేర్చిరి యోగాభ్యాసముచే భూమికి గజపెత్తున పైకి చేసను యోగమును ఉపాసనతో తోడిచిరి

కృష్ణా జిల్లాలోని వేదాద్రి క్షేత్రమును సశిష్య సమేతముగా దర్శించి తపోదరించి తర్పణ హోమములను అన్నదానములను చేసిరి

వైదికనియోగి తగవాలలో తలదూర్చుటకు వారెంత మాతము అంగీకరించలేదు దైవాద్వైతులు నియోగులనే వాదనను వారు ఖండించిరి వేదమునే ప్రకాశించువారు వైదికులు

మనమందరమును వైదికులమే వైదిక నియోగులకు బ్రాహ్మణ ధర్మములన్నియు సమానములు నిరర్థక భేదములరేకెత్తించి కుటుంబ కలహములకుప్రకిమి పకుడు అని వారిని నిందించిన నియోగులను హెచ్చరించెను

"శాశ్వతమైన గంధ సంతానమును ముద్రింపరా" అని శిష్యులు శ్రీవారిని ప్రశ్నింపగా "వ్యాసశంకరాదులుముందుగా ముద్రణాలయములు పెట్టుకొని గ్రంథ రచన చేయలేద"ని శలవిచ్చిరి

ముప్పది రెండు సంవత్సరముల వయసున మధుమేహవ్యాధి చికిత్సకై శిష్యుల బలవంతమున మద్రాసులోని పండిత గోపాలాచార్యులవారి వద్దకు రామారావు వెళ్ళిరి గ్రంథ రచన మానుకొనిన చికిత్స సాధ్యమని శ్రీ రామారావుకి ఆచార్యులవారు శలవిచ్చిరి అందులకు రామారావు "నామాత్మ శరీరమున కేబాధయలేదు నర్థాలశరీరముచే సాధింపదగినదిలేదు. అని సమాధానమిచ్చిరి అంతటి ఆచార్యులవారు బ్రహ్మవేత్తలకు

(మిగతా 6వ పేజీలో

భావికాలపు బాటసారులు

—కె. రాజశర్మ

హృదయాలువిప్పి
మృతులకై నతులసేతుము
ఆనతమైన మానవతను
పునరున్నత మొనర్ప జూతుము;
పసిడిరెక్కల స్వేచ్ఛా విహంగం
పరుగులెత్తనిపోటు లేదని
త్రిశంకు స్వర్గాలు స్పృశించె
విశ్వామిత్రుల కెప్పుడు పోటురాదని
సత్యానికె హరిశ్చంద్రులకె లైసెన్స్
కలదనే చార్వాకవాదం ఇక ఉండదని
ఎదలపొదల్లో సమతాలతలు పల్లవింప
గుండె గుండెలో నవతా సరిత్తులు నుప్పలింప
అడుగడుగులో ఆశయధారి కలకల గానంతో
స్వతంత్రామృతాన్ని సమంగా పంచుకోజూస్తాం
స్వార్థపుఊబిలో పిరాబాలు కొన్ని దిగబడిపోతున్న
నిషాలోకం ఉషాపరిణయంలో అనిరుద్ధులు కొందరు
అందాన్ని ఆకట్టుకొంటున్నా
కంటకాల్లోనే కాలాన్ని కర్పూరంచేసి
పాషాణం నుండి పయః పూరాన్ని తీసి
ఒక్కొక్క నెత్తురు కణంలో ఒయాసీస్సులు సృష్టించి
భావికాలపు బాటసారుల పథాల నుగమంచేసి
మసిపూసిన మాయలమారికి మంచితనం దీపం వెలిగించి
వంచనను తోడెద్ద బండిపై వంపించి
కండ్లెన నివ్వనేర్వని జ్ఞానశిఖపుకు యవ్వనంపోసి
యెగిరిపోయిన శాంతికపోతాలకు; ప్రతియెదలో
పతిక్షణం కదిలే జీవన్మధురాతాలకు
హృదయాలువిప్పి నతులసేతుము

జనని - జవరాలూ

"రామకృష్ణయ్యగారి పిల్లలకు సంబంధం కుదిరిందట"

"ఎవరికీ?...శారదకే"

ఆ!...శారదకే లోకంలో ఎటువంటి వాళ్ళకూ పెళ్ళిండు అయిపోతున్నాయిగాని మా శకుంతలమ్మకు కళ్యాణ మదియ ఎప్పుమెస్తుందో తెలీదు" సీతమ్మ కళ్ళ నీళ్ళు ఒత్తుకొంది

"దానికేముందిలే పెళ్ళి కాకుండా అలాగే ఉండి పోతుందా ఏం, వాళ్ళ శారద కంటె ఎం తీసిపోయింది మీ అమ్మాయి" అని ఊరడించాను

"అసలు శారదకు పెళ్ళవుతుందనే అనుకోలేదు" అంది సీతమ్మ, విషయం ఎరటంలో సాయంత్రమే.

"ఎవరసు కొంటారు? నాలుగేండ్ల క్రితం

కథానిక

దానికాలేజీ చదువు ఎందుకు ఆగిపోయిందో ఎవరికి తెలీదు? పరువున్న వాళ్ళెవరూ ఆ సంబంధం చేసుకోరు ఇంతకూ ఆ తలమాసిన సంబంధం ఏదో చెప్పావుకాదు"

"వెంకట్రామయ్యగారి రెండో కొడుకు వేణుకు మాట్లాడారు వాడు అక్కడెక్కడో పెద్ద ఉద్యోగంలోనే ఉన్నాడట"

"మిలిటరీలో ఉన్నాడులే మిలిటరీ వాళ్ళకేం నిత్య, నియమమా? బహుశా అమ్మాయిగారి జాగోతం తెలిసుండదు"

"ఆ మాతం సంబంధం శకుంతలకు దొరకలేదు చూడక్కా నా వెంకం ఎలాంటిదో నీకు తెలినిదేముంది? అది పీడ వదిలి ఉదుప

అత్తాకోడళ్ళ ఘర్షణ ఇతివృత్తంగా చిత్రం

అన్యాయాన్ని ఎదిరించటంలో నదురు బెదురులేని వల్లెటూరి పిల్లగా, రాలుగాయి అత్తలను సైతం దిద్దగల గృహిణిగా, ఆదర్శవంతురాలైన కోడలుగా విభిన్న పాత్రల్లో లీనమై నటిస్తున్న సుందరీ విలింస్‌వారి "అత్తలూ-కొడళ్లు" చిత్రం దాదాపు మూడువంతులు నిర్మాణమయింది.

చక్కని సెంటిమెంటు. గ్రామీణ కుటుంబ జీవితం యితివృత్తంగా గల ఈ చిత్రం షూటింగ్ గత నెల 22 నుంచి 30వరకు వాహినీస్టూడియోస్‌లో జరిగింది.

అత్తకు మారుపేరైన నూర్జహాంతం, ఆమెకు అత్త హేమలత మూడు తరాల, ఇందుగణమంతా పాల్గొన్న ప్రధాన క్లయిమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ జరిగింది.

ఆధునాతనమైన అందాల క్లబ్‌సెట్‌పై "తుక్కుల్లో చందుడు ఒక్కడే ఒక్కడు ఇక్కడవున్న రసికులలో ప్రతిఒక్కడూ తంద్రుడే" అంటూ అందాలతార జ్యోతిలక్ష్మి క్లబ్ తినికల్ని సమ్మోహితుల్ని చేస్తూన్న దృశ్యాన్ని చిత్రీకరించారు.

సి.నారాయణరెడ్డి రచించిన ఈపాటను ఎల్. ఆర్. ఈశ్వరి పాడింది.

కృష్ణ, జగ్గారావు, ఆనంద్‌మోహన్‌ల పైటింగ్ సన్నివేశాన్ని కొత్త తరహాలో మలిచారు.

ఈనెలలో అవుట్‌డోర్ షూటింగ్ రెండుపాటల రిహార్సింగ్ జరుగుతాయి.

పెత్తనంకోసం అత్తా కోడళ్లమధ్య తగవులాటగా ఇంటిలో పరియించే కథల్లో తాన్ని నృష్టించే భావస్ఫురణల్ని, దుష్ప్రలోభాలను బాట పర్యవసానాలను కుటుంబగాథా చిత్రంగా మలచడానికి దర్శకులు వి. శంద్రశేఖరరెడ్డి కృషి గావిస్తున్నారు

జాజిశ్రీ, నూర్జహాంతం, మణిమాల, భాయాదేవి, లీలారాణి. నిర్మల కృష్ణ, బాగభూషణం అల్లు రామలింగయ్య, రాజబాబు, చంద్రమోహన్, రావి కొండలరావు, కె.వి. చలం, పెరుమాళ్ళు మొదలగువారు నటిస్తున్నారు. చిత్రానికి మాటలు వినిసెట్టి పాటలు ఆత్రేయ. నారాయణరెడ్డి సమకూర్చారు సంగీతం కె. వి. మహదేవన్.

* * *

ప్రతిపక్ష కాంగ్రెస్‌కు శివాజీగణేశన్ మద్దతు

ప్రతిపక్ష కాంగ్రెస్. నాయకత్వపార్టీ మొదలైనవాటితో కూడిన సంఘటన ప్రభుత్వానికి సి. రాజగోపాలాచారి, కె. కామరాజ్ సందేశంతో ఒక ప్రకటన చిత్రాన్ని తయారు చేస్తున్నారు ఈ సంఘటన అభ్యర్థుల తరపున ప్రచారానికై తమిళనాడు అంతటా శివాజీగణేశన్ పర్యటించనున్నారు.

* * *

వోటింగ్ ప్రాధాన్యంపై డాక్యుమెంటరీ చిత్రాలు

రానున్న అర్థాంతర ఎన్నికల దృష్ట్యా వోటింగ్ ప్రాధాన్యాన్ని వోటర్లదర్శాన్ని, వోటింగ్ పద్ధతులను తెలిపే డాక్యుమెంటరీ చిత్రాలను విలిమ్స్ డివిజన్ వారు విడుదల చేసారు

"మీ వోటు" అనేచిత్రం ప్రతివోటరు వోటు ఎంత అమూల్యమైనదో. ప్రజలకు నచ్చిన ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి ఎలా ఉపకరిస్తుందో వివరిస్తుంది

"నవ్యంగా వోటు చేయడం" అనేది వోటింగ్ పద్ధతులను వివరిస్తుంది.

మూడవ చిత్రం "మీ ఎంపిక" అనేది అభ్యర్థులు, వారి ఏజెంట్లు తూపే ఎరలకు భ్రమ పడరాదని తెలుపుతుంది. "ఆత్మ గౌరవం" అనే మరోచిత్రం. ఇంటికి చేరువలోనే పోలింగ్ కేంద్రం ఉన్నా, అభ్యర్థుల ఏజెంట్లు నమకూర్చే వాహనాన్ని నిరాకరించి నడచి వెళ్ళి వోటర్లు తూపుతుంది. మరికొన్నిమాటా ఇలాంటివే ఉన్నాయి.

చిత్రభూమి

తారలు నటించే చిత్రాల సంఖ్యపై ఆంక్షతొలగింపు

నిర్మితసంఖ్యకన్న ఎక్కువ సినిమాలలో పనిచేయటంలను నిర్మాతలు ఇష్టపడటంలేదని ప్రధానమంత్రి సంఘం తన నిర్ణయాన్ని దక్షిణ భారత చిత్ర వాణిజ్యమండలి రద్దుచేసినది.

గతనెల 22 తేదీన ఫిల్ముఛేంబర్, నిర్మాతల విభాగం ఆమోదించిన తీర్మానం మేరకు వాణిజ్యమండలి ఈ నిర్ణయం గైకొన్నది.

ప్రధానా నియమావళి సంఘం తీసిన నిర్ణయంపల ఇబ్బంది కలుగుతున్నట్లు నిర్మాతలు కోరినందువల, ఈ విషయమై పునరాలోచించవలసినదని ఛేంబర్‌కు నిర్మాతల విభాగాన్ని కోరింది.

నిర్మిత సంఖ్యకన్న ఎక్కువ చిత్రాలలో నిర్మాతలు నటులను "బుక్" చేసుకోరాదనే నిర్ణయం ప్రస్తుతం అవసరంలేదని ప్రస్తుతానికి ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని వారు కోరారు.

గత నెల 19వ తేదీన జరిగిన ఛేంబర్ కార్యవర్గ సమావేశంలో నిర్మాతల విజ్ఞప్తిని ఆమోదించారు

* * *

శ్రీ వేంకటేశ్వర వైభవం

తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్య వైభవాన్ని అవతారతత్వాలను కోటాను కోట్ల భక్తుల విరజాంచితాని యీడేర్చేందుకు సి.హనుమంతరావు తిరుపతి దేవస్థానంవారు అద్వితీయంగా చిత్రీకరించి ఊరూరా వాడవాడా ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అతిత్వరలో ఆంధ్ర పదేశంలో లక్ష్మీ విలింస్ ద్వారా విడుదల కానున్న, యీ చిత్రంలో స్వామివారి సుప్రభాత సేవనుంచి ప్రారంభించి విశ్వరూప సందర్శనము తోమాలసేవ పూలంగిసేవ నవ్వన కలకాలిషేకము కల్యాణోత్సవము శ్రీ స్వామివారి దర్బారు. ఏకాంత సేవ అదిగాగల నిత్యసేవలు గాక ఏకాదశి కొసాగి జరిగే బ్రహ్మోత్సవ, దశోత్సవాలు ఇరవై ఐదు సంవత్సరములకొకసారి జరిగే అష్టబంధన మహా సంప్రోక్షణోత్సవం మొదలైన పవిత్ర ఉత్సవాలను చిత్రానందకరంగా అవతారంగా చిత్రించి కన్నులున్న ప్రతి ఒక్కరు చూచి తరించే మహాభాగ్యాన్ని కలుగజేసారు

సర్వమత సామరస్యాన్ని, పరమానవ సమానత్వాన్ని ఉద్బోధించేలా చిత్రంలో ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ యస్. రాజేశ్వరరావు స్వరకల్పన తీసిన ఆరు పాటలు మంగళంపల్లి బాలమురళీకృష్ణ, పి. బి. శ్రీనివాస్. ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల. కీరవాణి గోపాలరత్నం గానం చేసారు. ఇవిగాక శ్రీ స్వామివారి అనన్య వైభవంతోపాటు జనామనాలుగా సత్కీర్తి యోగం అవుతున్న శ్రీ స్వామివారి సంపద్వైభవము, భక్తులు దర్శించి తరించవలసిన ఆకాశగంగ పావనతీర్థం. గోగర్భం రమ్యాతి రమ్యమైన ప్రకృతిశోభ చిత్రించారు రెండు సంప్రదాయాలకు అనేక విధ్య పయస్సాంకేతికి చిత్రితమైన యీ చిత్రానికి భాష్యగాహకులు కె. యస్. ప్రసాద్ పాటలు: ఆత్రేయ, సి. నారాయణరెడ్డి, ఏడిద జయేశ్వరరావు, ఎడిటింగ్: నరసింగరావు, జగదీష్ రచయిత: శ్రీపతి దత్తాత్రేయశర్మ. బ్యాక్ గ్రౌండ్: జగ్గయ్య. దర్శకత్వం పి. డి. ప్రసాద్; నిర్వహణ శ్రీయం. చంద్రమోహనరెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్-తిరుపతి-తిరుమల దేవస్థానం).

సబ్సిడీ పథకం కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

హైదరాబాద్‌లో నిర్మాణమయ్యే చిత్రాలకు ఇచ్చే సబ్సిడీపథకాన్ని మరి కొంతకాలం కొనసాగించాలని హైదరాబాద్ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ కె. ఎన్. రాము రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

నగరంలో 'దక్కన్ ఫిలింస్' చలనచిత్ర నిర్మాణసంస్థ కార్యాలయం ప్రారంభోత్సవ సభకు అధ్యక్షతవహించిన ఆయన పై విధంగా అన్నారు

రాష్ట్ర సమాచారశాఖ మంత్రి గౌరవ కార్యదర్శి శ్రీ కాకూర్ వి. హరిప్రసాద్, కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసారు.

"ప్యాసారాహి" అనే హిందీ చిత్రాన్ని నగరంలోనూ చుట్టుప్రక్కల ప్రాంతాలలోనూ చిత్రీకరించాలనుకొంటున్న నిర్మాతలు శ్రీయుతులు ఎం.ఎస్. బేగ్, ఎం. కె. బేగ్‌ను ఆయన అభినందించారు.

రాష్ట్ర ఆర్థికశాఖ ఉపకార్యదర్శి శ్రీ వి. ఆర్. భూషణం, హైదరాబాద్ ఫిలిం వాణిజ్య మండలి గౌరవ కార్యదర్శి శ్రీ చెల్వరాజ్, జనసంబంధ శాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ కమల్ ప్రసాద్ 'కమల్' ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

'ప్యాసారాహి' చిత్రంలోని నటీనటులను డైరెక్టర్ నిర్మాతలను ఆర్. నాగేశ్వర్ రావు స్మారకసభ ప్రధాన కార్యదర్శి శ్రీ సునీల్‌కుమార్ సభికులకు పరిచయం చేసారు.

కుమారి ఏలా కాకూర్ వందన సమర్పణ చేసారు.

చలన చిత్రాలద్వారా ఎన్నికల ప్రచారం

సభలు, సమావేశాలు, ఊరేగింపులు, బాల్ పొన్నరు, వినోద కార్యక్రమాల దశలను అధిగమించి చలన చిత్రాలను సైతం ఎన్నికల ప్రచారానికై రాజకీయ పక్షాలు వినియోగించుకోవటం ప్రారంభమైనది

ఒక్కొక్క నిముషంసేపు జరిగే ఈ ప్రచార చిత్రాలను అధికారి కాంగ్రెస్ వారు రెండింటిని జనసంఘం వారొక దానికి తయారు చేయించుకొన్నారు

సుప్రసిద్ధ డాక్యుమెంటరీ చిత్ర నిర్మాత ఎస్ సుఖదేవ్. "ప్రజాసేవకుడు" అనే శీర్షికతో ఒక చిత్రాన్ని, పాలిటిల్మోరియా మరో చిత్రాన్ని కాంగ్రెస్‌వారి పురమాయింపుపై తయారు చేసారు

ఆసియా ఫిలిమ్స్ చెందిన ప్రేమ్ ప్రకాశ్ జనసంఘం వారిని ప్రచారచిత్రాన్ని సిద్ధం చేశారు.

* * *

ఆర్. నాగేశ్వరరావు స్మారక సభ

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కె విజయభాస్కరరెడ్డి అధ్యక్షుడుగా నగరంలో ఆర్ నాగేశ్వర్‌రావు స్మారక సభను ఏర్పాటు చేసారు

శ్రీయుతులు కాకూర్ వి. హరిప్రసాద్, బి ఆర్ భూషణం, జాలూరివీరశలింగం గుప్త, కల్వ సూర్యానారాయణగుప్త కె.ఆర్ పట్టాభిరాం, ఈలపాట రఘురామయ్య తమ్మారెడ్డి కృష్ణమూర్తి, డి సంగమేశ్వరరావు (ప్రధాన కార్యదర్శులు) నునీల్ కుమార్ (ప్రధానకార్యదర్శి) ఎన్ రామన్న (కోశాధికారి) డి.ఆర్. నళ్లేనా, ఎ. యాదగిరియాదవ్, డి.ఎన్. గుప్త, టి విజయరాఘవాచారి, ఎన్. రామారావు, కె. రమపతి, పి. లక్ష్మీనారాయణ. సి.హెచ్ భాస్కర్‌రావు, కె కె. కమలాకరరావునాయుడు, టి. హనుమాండ్లు, ఎస్ వి.ఎస్. రామారావు, కె. సత్యప్రసాద్, టి సత్యనారాయణ, బషీరుద్దీన్ అహ్మద్, ఏ. ప్రభాకర్‌రావు పి సి.హెచ్. రామస్వామి,(కార్యదర్శులు) కె.ఎన్. రాము, చెల్వరాజ్. సత్యనారాయణ, శంకర్‌దాస్, కమల్‌వర్దాన్, కమల్, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు, పద్మశ్రీ ఎన్.టి. రామారావు, నటసామ్రాట్ ఎస్.వి రంగారావు. గుమ్మడి వెంకటేశ్వరరావు, సి. నాగభూషణం, (డైరెక్టర్ల బోర్డు సభ్యులు)

ప్రాణంపోయడం ఏ దశలో సాధ్యం

పునరుజ్జీవన రంగంలో సాధించిన విజయాల ఫలితంగా మరణించినవారు కొన్నివేలమంది మళ్ళీ బ్రతికి. సంధానికి ఉపయోగకరంగా పనిచేస్తున్నారు సోవియట్ యూనియన్ అంతటా వైద్యశాలలలో ప్రత్యేకంగా పునరుజ్జీవన దళాలు ఏర్పాటు చేయబడ్డాయి వైద్య శాస్త్రరీత్యా మరణం సంభవించిన క్లినికల్ డెత్ 5-6 నిముషాలు దాటితే ఉక్కర్లు శరీరాన్ని పునరుజ్జీవింప చెయ్యలేకపోవడం దుర్దృష్టకరం మెదడు. గుండెలోని అతి సున్నితమైన కణాలలో జీవగత శైథిల్యం ఏర్పడకపూర్వమే యిది జరగాలన్న మాట అమూల్యమైన యీ కాలాన్ని పొడిగించగలుగితే, అశాల మరణాలు, అర్థంలేని చావులూ చాలవరకు తగ్గించవచ్చును

పునరుజ్జీవన శాస్త్రవేత్తలూ జీవరసాయన వేత్తలూ అన్నివేళలలోనూ యీ అముదు నిముషాల వ్యవధిని అధిగమించే మార్గాలకోసం చాల శ్రద్ధగా పనిచేస్తున్నారు యురెవాన్ వైద్య విద్యాసంస్థలోని పెదలాజికల్ ఫిజియాలజీ విభాగంలోని శాస్త్రవేత్తలు యీ సమస్యను పరిష్కరించేటందుకు కృషి చేస్తున్నారు.

పునరుజ్జీవనకు ప్రధాన ఆటంకంగా వున్నది హైపోక్సియా అంటే ప్రాణవాయువు లోపం ఈ లోపంవలన మెదడులోని కణాలు ధ్వంసం అవుతాయి యురెవాన్ వైద్య విద్యా సంస్థలో ఒక విభాగం అధ్యక్షుడు ప్రొఫెసర్ నర్కిల్యాన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎలక్యాని డాక్టర్ జకర్యాన్‌లు 'అరగాట్స్'లోని చాల ఎత్తున కొండమీద వున్న తండంలో చాలా పరిశోధనలు జరిపారు చాల ఎత్తు ఎదేశాలకు అలవాటుపడిన దేహాలు ప్రాణవాయు లోపానికి బాగా అలవాటుపడి వుంటున్నాయనీ, ఆ సందర్భాలలో క్లినికల్ మరణం సంభవించిన 10-12నిముషాలవరకు హైపోక్సియా ఏర్పడకలేదనీ వారి పరిశోధనలు చూపుతున్నాయి. ఈ పరిశీలనలకు ఎంతో శాస్త్ర ప్రాముఖ్యం, ఉపయోగమూ వుంది

పునరుజ్జీవనావశ్యకతలమీద జ్వర ఫలితాలు ఎలా వుంటాయో యింతవరకు పునరుజ్జీవన శాస్త్రవేత్తలకు బాగా తెలియదు కాని, ఒక్కొక్కటి నుష్టమలుంటాయి మరణానికి ముందు జ్వరస్థితి వుంటే మరణించడం సాధ్యం కాదు ఏమిటి కారణం?

ఈ సమస్యను పరిష్కరించడానికి సాక్ కచత్ర్యాన్ పదేళ్లు చాల తీవ్రమైన పరిశోధనలు జరిపారు మరణం జ్వరం తర్వాత వస్తే, మరణించేముందు చివరి దశలో శరీరాంగాలూ, ధాతువులూ చాల మార్పులు చెందుతాయి జీవధాతువులాగా దెబ్బతిన్నటుంటాయి అన్నింటికన్న ముఖ్యం ఏమంటే పి.డి పదార్థాలు నీళ్ళలాగా మైకోర్ఎర్గిక్ కాన్వర్ మిశ్రమాలు బాగా తగిపోతాయి అంటే క్లినికల్ మరణానికి చాల ముందుగానే శరీరంలోకల్లా అతి ముఖ్యభాగాలైన మెదడు గుండెయొక్క శక్తిని పెంపొందించగల పదార్థాల నిలవలను జ్వరం కాలిచేస్తుంది

ఈ పరిశోధనల బలంమీద సాక్ కచత్ర్యాన్ ఒక వైద్య పద్ధతిని రూపొందించారు దానివలన శరీరం యొక్క ఆత్మ పరిరక్షణ శక్తులను ప్రోత్సాహపరిచినట్లయితే శరీరం మొత్తంగా మెదడులోనూ గుండె కండరాలలోను పిడివాదాలూ మాకోర్ ఎర్గిక్ కాన్వర్ సమ్మిశ్రమాలలో గాలవలు ఎక్కువ అయింది దీనికోసం శాస్త్రవేత్త పరిశోధనలు జరపుతూ ఇంతవుంటుంది. ఇన్సులిను గూకోజు ఇంజెక్షనులు యిచ్చారు ఇలా చేయటం వలన జ్వరంలో చచ్చిపోయిన అనేకమంది పునరుజ్జీవింప చేయగలిగారు అంతేకాదు మెదడు గుండె ఉదితనీ భాగాలను త్వరగా పనిచేయించగలిగారు తమ పరిశోధనల ఫలితాలను సూచీకరించి ఆ శాస్త్రవేత్త మరణానికిముందు అంత్యదశలోనూ పునరుజ్జీవనం తర్వాత అనునరంటవలసిన ఒక కొత్త వైద్య పద్ధతిని అద్వితీయమైన పద్ధతిని రూపొందించారు.

ఆర్మీనియను శాస్త్రవేత్తల కృషియొక్క ప్రాముఖ్యమూ వ్యత్యేకతా సోవియట్ లోనూ బయట కూడ పునరుజ్జీవన శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించింది. ఉదాహరణకి. వరల్డు సైకాలజీ అమెరికన్ రీసెర్చ్ కేంద్రం డైరెక్టరు పాక్ కచత్ర్యాన్‌ను ఆయన పరిశోధనల ఫలితాల సమాచారాన్ని పంపవలసిందిగా కోరారు.

రామకృష్ణ ఆశయం

(8వ పేజీ తరువాయి)

దేశులమీదుగా జరిపించి సంతోషించారు. ఆ తర్వాత రంగేళ్ళకు రాధ పెళ్లి జరిపించారు. ఇప్పుడిద్దరు బెళ్ళెళ్ళ పెళ్లికూతుళ్ళయి తనకు సగంబాధ తగ్గినట్టయింది

రామకృష్ణ ముగురు తమ్ముళ్ళు చదువులయిపోయి ముగురూ మంచిమంచి ఉద్యోగాలు చేస్తున్నారు ఒకరు టీచరుగా, ఇంకొకరు అసిస్టెంటు మేనేజరుగా మరోరు స్టీడర్‌గా తయారయారు

రామకృష్ణ ఆశయం ఫలించింది ఆతని కలలు బంగారు అలలుగా మారాయి రామకృష్ణలో నిజంగా రాముడు కృష్ణుడు ఉన్నారేమో! అతడు నిజంగా దైవస్వరూపుడే కాకుంటే నిస్స్వార్థపరుడు తనవారి బాగోగులు చూచే ఆదర్శమూర్తి అలాంటి వారు సమాజంలో నూటికో, కోటికో ఒకరు

జననీ-జవరాలూ

(8వ పేజీ తరువాయి)

ధాటికి తటుకొని ఎవరూ మాట్లాడరేరు. ఇంక సీతమ్మో లెక్కాపోరు మూసుకొని పోయింది...అయినా కారిది కెంపోయే కాలమబ్బా...దాని చాలకం సంసార పక్షంగా ఏనాడుందిగనుక! కాటా ఎదిగిన కూతుర్లిద్దరున్నారు. ఎంత అణకువగా ఎంత మర్యాదగా నా అనుజ్ఞలేనిదే అడుగు తీసి అవతల పెట్టరే!పీటిలోకి వెళ్లి పంచివతల ఎత్తరే! అంతా పెంపకంలో ఉంది. తల్లులను బట్టే పిల్లలూ...'ఏమండోయ్' ఎవరో పిలిచి నట్లయి ఇవతలకువచ్చాను

అదా మగా కాలేజి పిల్లలు ఇరవై మంది దాకా ఉన్నారు. కాళ్ళిద్దరి మధ్యా సుతాత. ఇంకో కుర్రాడు పూలమాలల్లో ఉన్నారు. అంటే...అంటే. ఏమిటి యీ దృశ్యం అబ్బా తల తిరిగి పోయింది అందరి పిక పికలూ పకపకలూ చెవ్వెలా దూర్మోగాయి

రామారాయ కవి

(8వ పేజీ తరువాయి)

మీకు బహువిధార రసాయనమే పరమౌషధమనిరి

శ్రీరామారావు తమ చరమ దశ వరకు గ్రంథరచన చేయుచునే యుండిరి. చివరకుదాచకుడువు వ్యాధితో,1914సంవత్సరము అక్టోబరులో మరణించిరి.

వారిని ప్రశంసించుచూ శ్రీ తిరుపతి కవులిట్లనిరి

అతడింటనుండియే పం
డితులం పిలిపించి విద్యనేర్చెన్ శాస్త్రస్మృతి
ముఖ్య కళాగతి న
సద్గుగుడంతెకాదుకవితాన్వితుడున్

(లంకా సుందర రామశాస్త్రి రచించిన జీవిత చరిత్ర మాధారంగా కృతజ్ఞతతో)

ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు

నోటిఫికేషన్

డి 1 మరియు డి 2 వర్కిల్స్‌లో గల విద్యుచ్ఛక్తివాడకం దారకు ఇందు మూలముగా తెలియజేయడమే మనగా హైదరాబాదు, హిమాయత్‌నగర్‌లోని విద్యుచ్ఛక్తి రెవెన్యూ కార్యాలయం నెం 2. డివ్యూటీ చీఫ్ అకౌంటెంటు కార్యాలయంలో 17-2-71 తేదీనుండి కొత్త కలెక్షన్ కేంద్రము ప్రారంభించబడును. కాబటి 17-2-71 తేదీనుండి పనిచేయురోజులలో ఉ. 10-30 గం నుండి సా 8-30 గం. వరకు తమ విద్యుచ్ఛక్తి బిల్లులను హైదర్‌గూడ, బషీర్‌బాగ్. హిమాయత్‌నగర్ వార్డికర్‌బాగ్, పాత ఎం.ఎల్.ఏ క్వార్టర్లు మరియు దొమలగూడా ప్రాంతంలోని కొంతభాగానికి చెందిన వాడకం దారులు సౌకర్యంగా పైన తెల్పిన కొత్త కేంద్రములో చెల్లించవచ్చును.

అదే విధముగా ఎ 4 మరియు ఎస్ వర్కిల్స్‌కు చెందిన హుమాయూన్‌నగర్, గడ్డి మల్కాపూర్, మెహదీపట్నం, టోలీచౌక్, గోల్కొండ సెకండ్ లాన్సర్స్, హుస్సేన్‌షావలిదర్గా మరాడ్ నగర్ సంతోష్‌నగర్, ఎల్. ఐ. సి. కాలనీ. ఇంకంటాక్స్‌కాలనీ, నయ్యద్‌అలీ గూడల వాడకం దారుల సౌకర్యార్థం ఆసఫ్‌నగర్, 33 కె వి సబ్‌స్టేషన్ వద్దగల అసిస్టెంట్ ఇంజినీర్, లైన్స్ 1. కార్యాలయంలో క్రొత్త కలెక్షన్ కేంద్రము ప్రారంభించబడును

కాబట్టి పైనతెల్పిన ఐస్టీలలోనివాడకం దారులు ప్రస్తుతం తమబిల్లులను చెల్లిస్తున్న విధముగా చిరాగ్‌అలీలేన్‌లోని విద్యుచ్ఛక్తి రెవెన్యూ కార్యాలయం నెం 1. డివ్యూటీ చీఫ్ అకౌంటెంటుకుబదులు, 17-2-71 తేదీనుండి కొత్తగా ప్రారంభమగు కలెక్షన్ కేంద్రములో ఉ 8-30 గం. నుండి మ 12-30 గం మధ్యకాలము పనిచేయు రోజులలో చెల్లించవచ్చును.

విద్యుచ్ఛక్తి వాడకందార్లు తమ బిల్లులను వీలైనంత సమీపమునగల కౌంటర్లలో చెల్లించుటకు కల్పించబడిన ఈ అవకాశమును సద్వినియోగ పరచుకొనగోర్తాము.

(సం॥ కె. గౌరీశంకరం)

సూపరింటెండింగ్ ఇంజినీర్, ఆపరేషన్ సిటీ సర్కిల్, హైద్రాబాదు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికిందరాబాద్ డివిజన్

టెండర్ నోటీస్

దిగువ సీయబడిన పనులకు ఎం.సి.హెచ్ యొక్క కంట్రాక్టర్లనుండి సీలు చేయబడిన టెండర్లు 22-2-1971 తేదీ సా 4 గం వరకు స్వీకరించబడి, వీలైన పక్షంలో అదే రోజు సా. 4-30 గం విప్పబడును. దరావతు డబ్బును 20-2-71 తేదీదు డివిజన్‌లో చెల్లించవలెను. టెండరు డాక్యుమెంట్లదరమ చెల్లించి పొందినదారీదుతోపాటు దరఖాస్తులు 18-2-1971 మ 1 గం. లోగా ఆందజేయవలెను. టెండరు షెడ్యూల్సును ఈ తిగువ పంతకము దేనినతారి కార్యాలయములో 15-2-71 తేదీన మ. 3 గం నుండి సా 5 గం వరకు పొందవచ్చును

కారణములు తెల్పకుండా ఎట్టి టెండరునైన లేక అన్ని టెండర్లను స్వీకరించు లేక తిరస్కరించు హక్కును అందుకు తగిన అధికారి కలిగి యుంటారు.

క్రమ సంఖ్య	పని వివరములు	అంచనా దర రూ.	తరువాత దర రూ.	టెండర్ దర రూ.	పని పూర్తి చేయు వ్యవధి
1	సీటి సరఫరా పథకం రీమోడలింగ్‌వకు ఉపయోగపడు మడి సీనము సరఫరా చేసి అందజేయుట (16 మీ.ట)	ఒక అం॥ 2,500/-	5-15	2 నెలలు	
2.	సీటి సరఫరాపథకం రీమోలిడింగ్‌వకు ఉపయోగించు "స్పన్ యార్న్" సరఫరా చేసి, అందజేయుట,	5,000/-	125/-	5-15	1 నెల
3.	'సి' జోన్ యొక్క బస్తీలాల్ పేట ప్రాంతంలో 12". 10", 9", 8" మరియు 4" సి ఐ. పైపులైసు వేసి, జాయింట్ చేసి, పిన్సు చేయుట.	14,000/-	350/-	5-15	2 నెలలు
4.	జోన్ 'ఎ'లో 8", 6" మరియు 4" సి. ఐ. పైపులైన్ వేసి, జాయింట్ చేసి, పిన్సు చేయుట.	8,400/-	85/-	5-15	1 నెలలు
5.	ఆదయ్యనగర్‌లోని 128మరియు 126 నుండి 149 బ్లాకులలో 6" సిసెర్ వేయుట	8,600/-	90/-	5-15	1 నెల
6	ఆదయ్యనగర్‌లోని 224-286 బ్లాకులకు 6"సిసెర్ యొక్క రీమోడలింగ్	4,100/-	100/-	5-15	1 నెల
7	ఆదయ్యనగర్‌వద్ద 124,126-150 బ్లాకులకు 6" అండర్ గ్రౌండ్ సిసెర్ జాంచివేయుట	8 600/-	90/-	5-15	1 నెల
8	సికిందరాబాద్, విక్టోరియా గంజ్‌లో కప్పులేని డ్రేయిన్ నిర్మించుట.	5,000/-	125/-	5-15	1 నెల
9.	డిసెల్ ఆయిల్ ఇంజను. (20 హెచ్. పి.)	10,000/-	800/-	—	1 నెల
10	ఒక బి-2, 20 హెచ్ పి డిసెల్ ఇంజను రిపేర్లు.	3,000/-	—	—	2 వారములు

సం॥ అదనపు సిటీ ఇంజినీరు

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

సికింద్రాబాదు డివిజన్.

పాత కోడళ్ళ ఘర్షణ ఇతివృత్తంగా చిత్రం

తారలు నటించే చిత్రాల సంఖ్యపై ఆంక్షతొలగింపు

సబ్సిడీ పథకం కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

ఆర్. నాగేశ్వరరావు స్మారక సభ

చలన చిత్రాలద్వారా ఎన్నికల ప్రచారం

ప్రాణంపోయడం ఏ దశలో సాధ్యం

రామకృష్ణ ఆశయం

జననీ-జవరాలూ

రామారాయ కవి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు నోటిఫికేషన్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ టెండర్ నోటీస్

కొబ్బరిచెట్లకుపట్టు చీడలు

కొబ్బరి తోటలను విస్తారముగా పెంచే దేశములలో గండకబరిజె పురుగుల ద్వారా కొబ్బరి మొక్కలకు వివరీతమైన నష్టము సంభవించుతుంది ఈ బరిజె పురుగులు కొబ్బరి మొవ్వుటాకులను పూత బయటికిరాని లేత కతళములను దాటిలోనికి ప్రవేశించుతాయి దీని వలన కొబ్బరి ఆకులు పూర్తిగా విచ్చుకొనకముందే కత్తిరింపబడి ఆకులునిర్వహించే వనిని పూర్తిగా నిర్వహించలేకపోతాయి. ఈ బరిజె పురుగుల దాడికి తీవ్రముగా గురియైన ఆకులు రెండు మూడు చోట్ల ఈ విధముగా కత్తిరింపబడతాయి దీని వలన కొబ్బరి మొక్కకు ఎంతోనష్టము సంభవించుతుంది. అంతేకాక, ఇళ్లు వేయుటకు, తడకలు అల్లుటకు కూడ ఈ ఆకులు పనికిరావు లేత కతళములను దొలుచుటవలన లోని పూత ఎక్కువభాగము నష్టమౌతుంది. దీని ద్వారా సుమారు 5 7 శాతము వంట నష్టమౌతుందని అంచనావేయబడింది గండకబరిజె పురుగులు దాడిచేసిన తరువాత గొలుసుపురుగులు, సూక్ష్మజీవులు బూజు మొదలైన వాటిద్వారా కొబ్బరి పంటకు మరింత నష్టము కలుగుతుంది. గండకబరిజె పురుగులు వదేవదే దాడి చేయుట వలన ఒక్కొక్కప్పుడు కొబ్బరినారు మొక్కలు చచ్చిపోతాయి మనదేశములో ఈ బరిజె పురుగులు కేరళనుండి అస్సామ్ వరకు వుండే కొబ్బరి తోటలన్నిటిలోను వ్యాపించి వున్నాయి. హింతూ మహా సముద్రములోని దీవులన్నిటిలో కొబ్బరితోటలపై ఈ పురుగులు దాడిచేస్తున్నాయి. ఏటికవలన ఒక్క కొబ్బరితోటలకేకాక జాజి, తుత, పోక, ఖర్జూరపు మొక్కలకుకూడా ఎంతో నష్టము కలుగుతుంది.

గండకబరిజె పురుగులు పేడగోతులు పెంటకుప్పలు, మరికిపోతూన్న కొబ్బరి రంగలు, నేలలో కప్పబడిన కొబ్బరిపీచు, కుళ్ళుతూవున్న ఇతర సేంద్రియ పదార్థములు మొదలైనవాటిలో బాగా వృద్ధిచెందుతాయి. అవి కూల పరిస్థితులలో ఈ బరిజె పురుగులు విరివిగా వృద్ధిచెందుటచే వీటిని అరికట్టుట ఒక సమస్యగా తయారైంది కొబ్బరి తోటలను అనుకొని అడవులు వుండే ప్రాంతములలో ఇవి మరింత ఎక్కువగా వృద్ధిచెందుతాయి.తడవుగలుగు వుండే స్థలములను కనిపెట్టి వాటిని దూరముగా తొలగించి నాశనము చేయుట మంచిది. కొబ్బరి తోటలలో ఇవి వృద్ధి కాకుండా నేలను పరిశుభ్రముగా వుంచాలి. ఇటివల కొబ్బరిచెట్ల మొవ్వులనుండి, లేత ఆకులనుండి ఈ బరిజె పురుగులను కొక్కెమువంటి సాధనముతో పట్టి వాటిని చంపుతూన్నారు. కాని, ఈ పద్ధతివలన లేతభాగములకు ఈ కొక్కెము గుచ్చుకొని చెట్టుకు నష్టము కలుగవచ్చును. అందుచేత కొక్కెములతో బరిజెపురుగులను జాగ్రత్తగా పట్టవలసి వుంటుంది. ఈ లేతభాగములో కొక్కెముల్వారా ఏర్పడిన గాయములో ఎర్రగొలను పురుగులు ప్రవేశించిచెట్టుకుమరింతనష్టము కలిగించుతాయి.అందుచేతఈగాయములకు నిప్పొడిని ఉపయోగించాలి.

భారత నవ చైతన్య యుగానికి మూల పురుషులు ముగ్గురు-గాంధి,నెహ్రూ, పటేలు. ఈ ముగ్గురు పరుగనగా త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణుమహేశ్వరాంశ సంభూతులనివిన్నుంది శంకరుడు రుద్రమూర్తియైనా శివంకరుడు నీలకంఠుడైనా కర్పూర కుందరవళశ్యాయగలవాడు. సర్దార్‌వల్లభాయిపటేలు అంటే. ఉక్కు మనిషి-అణువా వెన్నపూసలంటి హృదయం. అంతరాలాల